పెద్దకథ



ఎస్.ఎస్. ప్రసూన

# తెరచియున్న తలుపు

ఉదయం తొమ్మిదిగంటలవేళ.

అప్పుడే వూరినుండి వచ్చిన సుజాత స్నానం ముగించి—వదిన సుమిత్ర ఇచ్చిన వేడి వేడి కాఫీసేవించి— పేపరు తీసుకుని ఈజీఛైర్లో వాలింది.

ప్రయాణం బడలికవున్నదేమొ. మెల్లగా కళ్ళు మూతలుపడ్డాయి.

'ఇదేమిటలా కుర్చీలోనే పవళించావు. లేచి గదిలోకి వెళ్ళి మంచంమీద పడుకో పోయావు? సరేలే! ఎలాగూ పదకొండు గంటలైంది. కాస్త భోజనంచేసిపడుకుందువు గాని!! సుమిత్ర లేపితే బద్ధకంగా కళ్ళు విప్పిన సుజాత.

'అన్నయ్యవచ్చాడా? రానిద్దూ అందరం కల్సే తిందాం' మళ్ళీ కళ్ళు మూసుకున్నది.

'మీ అన్నయ్య ఈ టైముకు రావటం ఎప్పుడన్నా చూశావా! ఆయనకు హాస్పటలే ఇల్లు, రోగులే ఆప్తులు. జనతో వంతేసు కుంటే మనకు శివరాత్రే—ఎవరినన్నా పెళ్ళి చేసుకోవచ్చుగాని—డాక్టర్లని మాత్రం ఛస్తే చేసుకోకూడదు. డాక్టర్లని చేసుకుంటే— తిండికి నిద్రకు నీళ్ళొదులుకోవాల్సిందే. ఈ సంగతి గట్టిగా గుర్తుపెట్టుకో అమ్మాయ్— రద్దూ మనం తినేద్దాం' సుజాత మాటకు ఎదురుచూడకుండానే వంట ఇంట్లోకి వెళ్ళి ఇద్దరికి కంచాలుపెట్టి వడ్డించింది సుమిత్ర

ప్రయాణం సంగతులు వదినగారికి చెప్తూ మెల్లగా తినసాగింది సుజాత.

'నీకు ఇష్టమని కాలీఫ్లవరు ఆలు దుంపలు కలిపి కూరచేసేను మరి కాస్త వేసుకో' అని వద్దన్నా బలవంతంగా వేస్తూ,

'అన్నట్లు చెప్పటం మరచాను. 'మాస్టారి పెళ్ళిట' అన్నది సుమిత్ర.

'ఏ మాష్టారి పెళ్ళి?' యాధాలాపంగా అడిగింది సుజాత.

'మన మాష్టారే, జగన్నాథరావు పెళ్ళి' వింటున్న సుజాత వులిక్కిపడింది నోట్లో పెట్టుకోబోతున్న ముద్దజారి కంచంలో పడింది తత్తరపాటు కప్పిపుచ్చుకుంటూ మంచినీళ్ళు త్రాగబోతే కొలబారి వుక్కిరి బిక్కిరైంది 'కాస్త నెమ్మదిగా తాగు ఎందుకంత తొందర' అంటున్న సుమిత్ర మాట వినిపించుకోకుండా—

'ఇక చాలు పెరుగుపోసెయ్ వదినా' అన్నది

'అదేమిటి కాస్తన్న తినలేదు ఇప్పటి దాకా బాగానేవున్నావుగా ఇంతలో ఏమైంది'

'బాగా తలనొప్పిగావున్నది వదినా, రైల్లో బాగా రష్‌గావున్నది నిల్చునేందుకైనా జాగా లేదు తెల్లవార్లు కన్నుమూయనేలేదు. కాస్సేపు పడుకుంటేనేగానీ ఈ తలనెప్పిపోదు' అంటూ పెరుగన్నం సగమయినా తినకుండానే కంచంలో నీళ్ళుపోసి లేచిపోయింది సుజాత.

'ఇదిగో ఈ లెటర్ నిన్ననే నీకు వచ్చింది మాష్టారు శుభలేఖకూడా పంపేరు చూడు' అని కవరుతోపాటు వెడ్డింగ్‌కార్డు కూడా సుజాతకిచ్చింది సుమిత్ర

'శుభలేక పంపేడా? ఎంత సాహసం!' వెర్రిగా ఆ కార్డువంక చూస్తూండిపోయింది సుజాత.

పి. యు. సి పరీక్షలు వ్రాసి హుషారుగా వచ్చిన సుజాతని చూస్తూ

'ఎలావున్నది పేపరు, బాగా ఆన్సరు చేశావా! ఇదేగా లాస్ట్ పరీక్ష' అడిగేడు జగన్నాధరావు

'బాగా' అని నెమ్మదిగా అంటారేం మాష్టారు 'క్లాస్' వస్తుందని ఢంకామీద కొట్టి చెప్పచ్చు మాష్టారిదగ్గిర శిష్యరికం వూరికే పోదులెండి' కిలకిల నవ్వింది సుజాత

'అయితే మాకు మంచి పార్టీవున్నదన్న మాట' నవ్వేడు జగన్నాధం

'రిజల్ట్సు రానివ్వండి మీకుకోరినరీతిలో ఎంత గ్రాండ్‌గా పార్టీ ఇస్తానో చూద్దురు గాని' కళ్ళు తిప్పింది.

'అబ్బో ఇప్పుడే వూరిస్తున్నావే ! అవును గాని—తరువాత ప్రోగ్రామ్ ఏమిటోయ్' కుతూహలంగా ముందుకు వొంగేడు.

'ఏమున్నది ! హాయిగా తినటం— జాలీగా తిరగటం — అర్ధరాత్రిదాకా స్నేహితుల్తో బాతాఖానీవేస్తూ—కార్డ్సు ఆడుతూ వదిన చేత మెత్త మెత్తగా అప్పచ్చులు తినటం' పకపకా నవ్వింది

'అదికాదు నెక్ట్సు ఫ్యూచర్ సంగతి'

అంతవరకు అల్లరిగా, నవ్వుతున్న సుజాతమోము మబ్బులుకమ్మిన జాబిల్లిలాగా మసగబారింది. క్షణంసేపు అలాగే తల దించుకుని,

'ఇంక చదవనేమో మాష్టారు !' అన్నది అతిమెల్లగా.

'ఏదేమిటి' తెల్లబోయాడు ఆమె నుండి మౌనమే జవాబు...

'వద్దు వద్దు—బ్రిలియంట్ స్టూడెంట్‌వి నీవేమానేస్తే ఎలా ? బి. ఏ. లిటరేచర్ తీసుకో—క్లాస్ వస్తుందని నేను ప్రామిస్ చేస్తున్నాను నీకు క్లాస్ వచ్చేట్టు చూసే బాధ్యతనాది' ప్రోత్సాహంగా భుజంమీద తట్టేడు.

'నాకంత అదృష్టం లేదు మాష్టారు' దిగులుగా అన్నదామె.

ఎప్పుడూ నవ్వుతూ, తుళ్ళుతూ గాలిలో ఎగిరే సీతాకోక చిలుకలాగా వుండే ఈ అల్లరి అమ్మాయిలో ఇంత దిగులు గూడు కట్టివున్నదేమా అని విస్తుబోయారు.

'ఏమ్మా సుజా—నీబాధ ఏమిటో నాకు చెప్పవూ ?' లాలనగా అడిగేసరికి ఆ పిల్ల కళ్లలో నీరు సుళ్లుతిరిగింది.

అతను అనునయంగా బ్రతిమలాడుతూ మళ్లీమళ్లీ అడుగుతూంటే ఇక తనబాధ దాచుకోలేక తలదించుకుని చెప్పసాగింది

* * *

నాకు నాలుగైదేళ్ల వయస్సు వున్నప్పుడే అమ్మను పోగొట్టుకున్నాను. తరువాత రెండేళ్లకు వచ్చిన పిన్ని ! 'సవతితల్లి' అన్న సార్ధక నామధేయురాలు—కానీ నా అదృష్టం. నాన్న నన్ను అల్లారుముద్దుగా కంటి రెప్పలాగే చూచుకునేవారు. దురదృష్టవంతురాల్ని, నాకా అదృష్టము ఎక్కువ రోజులు నిలువలేదు. హఠాత్తుగా గుండె పోటుతో నాన్న మరణించి నన్ను దిక్కులేనిదాన్నిగా చేశారు

మూటాముల్లె సర్దుకుని—నా సంగతే తనకు పట్టనట్టు పిన్ని నిర్దయగా నన్ను ఒంటరిగా వదిలి పుట్టింటికి వెళ్లిపోయింది.

నాన్న పోయినప్పుడు చూడటానికి వచ్చిన మా పెదనాన్న కొడుకు శేఖరు అన్నయ్య – నా దైన్యస్థితికి కరిగిపోయి దేముడులాగా ఆదుకుని నా కన్నీరుతుడిచి—తనతో తీసుకువచ్చాడు. అన్నయ్య సహృదయానికి వదిన మంచితనం తోడై నన్నింత దాన్ని చేశాయి అందుకు నేను సదా వారికి కృతజ్ఞురాల్ని, 'ఇంకా పైచదువులు చదివితే అందుకు తగిన వరుణ్ణితేవటం కష్టమని, ఇక్కడితో ఆపుచేసి ఎలాగో ఆమూడు ముళ్లు వేయిస్తే ఇక తమ భారం తీరుతుందని' వదిన ఆలోచన. అందుకు నేను బాధపడటంలేదు. ఇప్పటికే వారికెంతో రుణపడి వున్నాను. ఇకనైనా నాభారం తప్పించటం, నా కర్తవ్యంగదా ! అందుకే సంతోషంగా—అన్నయ్య వదినల నిర్ణయానికే తలొంచుతాను వారేమీ నాకు అపకారం తలపెట్టటం లేదుగదా ! నా భవిష్యత్తు చక్కగా తీర్చిదిద్దటానికే అన్నయ్య తాపత్రయం కూడాను నిజానికి నేను ఇంకా చదవాలని పట్టుబడితే అన్నయ్య తప్పక వొప్పుకుంటాడు. కానీ నాకే ఇష్టంలేదు. కాస్త ఆలోచించగలిగే జ్ఞానం వచ్చాక మన బాధ్యతలేవో మనం గుర్తించటం మనకే మంచిదికదా ! నాకైతే చదవాలనే వున్నది గానీ—కానీ...మాష్టారు నాలాటివాళ్లకు కోరిక లుండకూడదండీ. ' ఇంక మాట్లాడలేక కంఠం పూడుకుపోయి కన్నీరు చెంపల మీదకు జారింది.

కిటికీ రెక్కమీద ఒకచేయివేసి బైటకు చూస్తూ—ఆమె మాటలన్నీ విన్న జగన్నాధం తలతిప్పి ఆ పిల్లవంక చూశాడు. క్షణం అలాగే చూసి దగ్గిరగా వచ్చి భుజాలమీద చేతులువేసి.

'సుజా ! ఇప్పటిదాకా నీ బాధ్యత మీ అన్నయ్యది. ఇకనుండి నాది. నేను మీ అన్నయ్యతో చెప్తాను—' అతడి మాటను మధ్యలోనే అడ్డుకుంటూ 'ఆహా వద్దు వద్దు—మీకు పుణ్యముంటుంది' ఖంగారుగా అన్నది.

'పిచ్చిపిల్లా ఎందుకంత భయం ఏదీ నావంక చూడు' చిబుకాన్ని మునివేళ్లతో తాకేడు.

మంచులో తడిసి విరిసీవిరియని నంది వర్ధనం పూవులాగా వున్న మొహమెత్తి బేలగా అతడివంక చూసింది. ఆ చూపు అతడి గుండెను కరుణతో ద్రవింపచేసింది. గభీల్న ఆమెచుట్టూ చేతులువేసి దగ్గిరకు హత్తుకున్నాడు. ఆమె అతడి కౌగిట్లో ఒదిగి వెక్కివెక్కి ఏడ్చింది. దుఃఖోద్వేగం కొంత చల్లారేక తనచుట్టూ బిగిసిన అతడి చేతులు చూసి సిగ్గుపడి, అతడి చేతులు వదిలించుకుని దూరంగా జరిగింది.

'సిగ్గుపడకు సుజా—నేను మీ అన్నయ్యకు చెప్పి నిన్ను చదివించేట్లు చూస్తాను. ఆతరువాత కష్టం లేకుండా నిన్ను పెళ్లి చేసుకుంటాను. సరా ! మీ అన్నయ్య

కట్నాలు ఇవ్వలేడని భయపడి చదువు మానేయకేం—నీకు స్కాలర్‌షిప్ కూడా వచ్చేట్లు చూస్తాను—ఏం నామాటమీద నమ్మకంలేదూ ? పోనీ ఇప్పుడే పెళ్లి చేసుకోనేమిటి—తరువాతే నేను చదివిస్తాను' అతడలా అంటూంటే ఆమెకు సిగ్గు ముంచుకొచ్చి—తూనీగలాగా పరుగుతీసింది.

* * *

అప్లికేషన్‌ఫారమ్ తెచ్చి చేతికిచ్చిన అన్నగారి వంక సంభ్రమంగా చూసింది సుజాత. 'చూస్తావేమిటమ్మా, సంతకం చేయి' నవ్వుతూ అన్నాడు శేఖర్.

ఒక్కసారి అన్న మొహంలోకి చూసి తలవొంచుకుని.

'ఇంక చదవలేను అన్నయ్యా – ఇప్పటికి చదివింది చాలు' మెల్లగా భయం భయంగా అన్నది

'సుజా ! ఏమిటి తల్లీ ఎందుకిలా అంటున్నావు? మీ వదిన ఎవన్నా అన్నదా? నీకు త్వరగా పెళ్ళిచేయమని వదిన అన్నదనుకో. ఈ బి. ఏ. అయిపోయాక చేద్దామని నేనే నచ్చచెప్పను తను సరే అన్నది కూడాను. ఇంక నీకు సందేహమేమిటమ్మా !' అభిమానంగా అన్నగారు అంటుంటే సుజాత కళ్ళల్లో నీళ్లు తిరిగేయి.

'అలా అనకు అన్నయ్యా— వదిన ఏమీ అనలేదు. నేనే చదవాలనుకోటంలేదు ఇంత కాలం మీ అభిమానపు నీడలో ఆనందంగా పెరిగాను ఇంకా మీకు భారం ఎందుకు అన్నయ్యా' తలవొంచుకొని నేలమీద కాలి వేలితో గీస్తూ మౌనంగా వుండిపోయింది.

'అదేమిటమ్మోయ్ భారం – రుణం అంటూ కొత్తగా మాట్లాడుతున్నావు. రూపాయపైసల్లో లెఖ్ఖలు రాస్తున్నావా ఏం?' పకపకా నవ్వింది సుమిత్ర.

శేఖర్ చెల్లెలి భుజంమీద చేయివేసి 'అవునమ్మాయ్ మీ వదిన అన్నది నిజమే. ఎల్లాగూ లెఖ్ఖలు రాస్తున్నావు గనక ఈ బి. యే.కు అయే ఖర్చుకూడా రాసుకో చదువు అయాక తీరుద్దువుగాని' తనూ నవ్వుతూ అన్నాడు శేఖర్ !

'అప్పుడేనా, పెళ్ళికూడా జరిగేక, కట్నం కూడా పద్దులో రాసుకుని ఏకంగా రుణం తీర్చి అత్తారింటికి వుడాయిస్తుంది' అన్నా—వదినా జతగా నవ్వుతూంటే సుజాత సిగ్గుతో పుస్తకం మొహాని కడ్డుపెట్టుకున్నది.

# తెరచి మూసిన తలుపు

జగన్నాధరావు స్థానిక హైస్కూల్లో ఇంగ్లీషు టీచరు. శేఖర్ ఇంటికి పక్కనే వున్న ఇంట్లో ఒక గదిలోవుంటూ టీచరు వుద్యోగంచేస్తూ—బెనారస్ ఎమ్. ఏకి చదువుతున్నాడు అతడికి టీచింగ్‌లో మంచి ప్రతిభవున్నది. ఎంత అల్లరిచేసే దుడుకు పిల్లలైనా సరే అతడు క్లాస్ తీసుకునే సరికి – బుద్ధిమంతులల్లే మంత్రించినట్లు కూర్చుని శ్రద్ధగా పాఠాలు వింటారు ఆ చుట్టుపట్ల ఇళ్లలోకూడా అతడికి మంచివాడన్న పేరున్నది. అతడిదగ్గర చదువుకుంటే తమ పిల్లలు బాగుపడ్తారన్న ఆశతో ఆ చుట్టుపట్ల ఇళ్లల్లోని గృహస్థు తమ పిల్లల్ని అతడిదగ్గిరకు ట్యూషన్‌కు పంపేవారు. కానీ తన చదువుకు ఆటంకమన్న పేరుతో — ఎక్కువమందిని చేర్చుకునేవాడు కాదు, మరీ మొహమాట పెట్టే వాళ్లు ఏ ఇద్దరో ముగ్గురోతప్ప. సాయంత్రం వేళల్లో చిన్నపిల్లల్ని నలుగుర్ని చేర్చుకుని కధలు-కబుర్లు చెప్తూ కాలగడపటం అతడికదో సరదా !

సుజాత అన్నకొడుకు మురళి అయిదేళ్లవాడు ఎప్పుడూ మాష్టారిగదిలోనే వుండేవాడు. పెద్దచదివేవాడల్లే పలకా—పుస్తకాలు చంకబెట్టుకుని వెళ్లి చాక్లెట్లు చప్పరిస్తూ – చిలిపికబుర్లతో మాష్టర్ని ఆటలు పట్టించి అల్లరి చేసేవాడు. ఒూరిబుగ్గల్తో—చక్రాలలాటి కళ్లు తిప్పుతూ చిలిపికబుర్లు చెప్పే ఆ పిల్లాడంటే జగన్నాధాని క్కూడా ఎంతో ఇష్టం—పక్కఇల్లే కనక అస్తమానం అక్కడే ఆడుతూ పాడుతూవుండి ఒక్కోప్పుడు అక్కడే నిద్రపోయేవాడు కూడాను. వాడికోసం అప్పుడప్పుడు సుజాత జగన్నాధం గదికి వెళ్లేది. అలా అతడితో అయిన పరిచయం - అప్పుడప్పుడూ తెలీని లెఖ్ఖలు అతడితో చెప్పించుకోటందాకా వచ్చింది. అప్పుడామె స్కూలుఫైనలు చదువుతోంది. తరువాత పి. యు. సి. లో చేరేక, జగన్నాధం దగ్గిర ఇంగ్లీషు ట్యూషన్‌కు చేరింది. శేఖరమే జగన్నాధాన్ని పిల్చి చెప్పేడు. 'మాష్టరూ మా సుజా ఇంగ్లీషులో బాగా పూర్—మీరు కాస్త చూడండి' అన్నాడు.

'మీరు అంతగా చెప్పాలా ! పాస్ చేయించే బాధ్యత నాది' హామీ ఇచ్చాడు జగన్నాధం. అల్లాగే తనమాట నిలబెట్టుకున్నాడు కూడాను,

'మాష్టరూ బి.ఏ. లో సీటు వచ్చింది' గలగలా నవ్వుతూ వచ్చిన సుజాతని అప్యాయంగా చూస్తూ,

'మొత్తానికి గెలుపు సాధించావన్నమాట' నవ్వుతూ అన్నాడు.

'పరే పోరాటం లేకుండానే గెలుపు వరించింది మాష్టారి ఆశీర్వచన బలమంటే' ఫక్కున నవ్వింది.

'నిన్ను చూస్తే వరించాలనిపించదూ' చిలిపిగా అన్నాడు.

ఆమె పెదాలు సిగ్గుతో ముడుచుకున్నాయి.

అతడే మళ్లీ అన్నాడు.

'సరే సీటు వచ్చింది చాలా సంతోషమే—కానీ పాసైనప్పుడే నిజమైన గెలుపు. ఆ గెలుపు సాధించటానికి దీక్షతో కృషి సాగించాలి 'అమ్మో నేను చదవలేను బాబూ' అన్న పిరికితనం మచ్చుకైనా మనస్సులో జొరనీయకూడదు. దేనికయినా ధైర్యం ఉండాలమ్మాయ్. ఆశయాలు నెరవేర్చుకుందుకు అవసరమైతే పోరాటమూ సాగించాలి. అందరి బ్రతుకులు వడ్డించిన విస్తరిలాగానే వుండవు—కొందరి ముందు ఖాళీవిస్తరేవుంటుంది. మనమే ప్రయత్నించి మన విస్తరినిండా పంచభక్ష్యాలు నింపుకోవాలి. నా సంగతి చూడు.

నేను ఇంటికి పెద్దకొడుకుని నా తరువాత ముగ్గురు తమ్ముళ్ళు, నలుగురు చెల్లెళ్ళువున్నారు. యు. డి 'క్లార్క్'గా నాన్నగారు తెచ్చే జీతం పదిరోజులైనా చాలేదికాదు పెద్ద పెద్ద చదువులు చదివి ప్రతిభావంతుణ్ణనిపించుకోవాలనీ — హోదాగల వుద్యోగం చేయాలనీ ఇంకా ఎన్నో కోరికలు చిన్నప్పటినుండీ నా మనస్సు నిండా పేరుకున్నాయి ఏం లాభం? నాన్నగారి స్థితి ఇందుకు పూర్తిగా విరుద్ధం. ఎల్లాగో తినీ తినకా స్కూలుఫైనలుదాకా నెట్టించి ఇక నీ బ్రతుకు నీవే చూచుకో అన్నారు నాన్నగారు ఆరోజున ఒంటరిగా గదిలోపడుకుని ఎంత ఏడిచానో దేవుడికే తెల్సును. పోట్లాడి అయినా కాలేజీలో చేరాలన్న పట్టుదల పెరిగింది. అమ్మను బెదిరించాను.

నాన్నను ప్రతిమాలేను, ఫలితం శూన్యం— వారంరోజులు పిచ్చిగా ఎక్కడెక్కడో తిరిగి వారాలు చేసుకునైనా— అడుక్కుతినైనా సరే చదవాలన్న పట్టుదలతో ఇంటికి తిరిగి వచ్చాను ఇంట్లో అడుగుపెడ్తూనే చూసిన దృశ్యం స్తంభీభూతుణ్ణిచేసి నా నవ నాడులు కృంగదీశాయి

పక్షవాతంతో ఒక కాలు— చేయిపడిపోయి మాట్లాడలేని స్థితిలో మంచానికంటుకు పోయిన నాన్న—ఆ ప్రక్కనే కొంగుతో కళ్ళు వత్తుకుంటూ కుమిలి కుమిలి ఏడిచే అమ్మ బిక్కమొహాలతో దిక్కులుచూసే తమ్ముళ్ళు చెల్లెళ్ళు వాళ్ళ పసిమొహాల్లో దీనత్వం నా మనస్సుని కలిచివేసింది నా పట్టుదల సడలి—సంసారపు కాడి బుజాలకెత్తుకున్నాను మైనరు వెళ్ళీ వెళ్ళని వయస్సులో బడిపంతులుగా చేరి ఇంట్లో పరిస్థితులు కొంత కుదురుకున్నాక—మెల్లి మెల్లిగా చదివి బి.ఏ బియిడి అయి ఇప్పుడు ఎమ్. ఏకు చదువుతున్నాను. ఇది పూర్తి అయితే నా ఆశయం కొంతవరకూ ఫలించినట్లే—అంతే సుజాతా దేనికయినా—చొరవ— పట్టుదలతో ముందడుగువేయాలి అప్పుడే అవకాశాలు మనకాళ్ళదగ్గరకువస్తాయి' ఆత్మవిశ్వాసంతో వుత్సాహంగా చెప్తున్న అతడివంక విప్పారిన కళ్ళతో చూస్తూండిపోయింది సుజాత

క్రమంగా వారిద్దరిమధ్యా సాన్నిహిత్యం పెరగసాగింది రోజులో సగభాగం ట్యూషన్ పేరిట అతడి గదిలోనే గడపసాగింది అతడికి స్కూలు ఆమెకు కాలేజీవున్న టైము మినహా తక్కిన టైమంతా అతడితోనే ఆమెకు లోకం రాత్రి ఏ పదకొండు గంటలకో నిద్రకోసం తప్పనిసరై ఇంటికి వచ్చేది 'ఇంత రాత్రిదాకా చదువేమిటమ్మా ఆడపిల్లలు రాత్రిళ్ళు అలా తిరక్కూడదు' అని వదిన సుమిత్ర మందలిస్తే—

'చదవక పాస్ ఎల్లా వదినా, ఎక్కడో తిరగటమేమిటి మాష్టారి దగ్గరేగా' అని దబాయించేది అలా అని చదువూ అశ్రద్ధ చేసేదికాదు చేసినా అతడూరుకునేవాడు కాదు

ఆమెకు పాఠాలు చెప్పేటప్పుడు ఎంతో గంభీరంగా—సీరియస్‌గా చెప్పేవాడు ఆమె అప్పుడప్పుడూ చిలిపిగా అల్లరిచేసి—అతడి గాంభీర్యం చెదరగొట్టాలని చూసేది,

'ఇదిగో అమ్మాయ్! సినిమా గొడవ చేస్తే? నేనసలు మంచి వాణ్ణికాదు, చదవులో నిర్లక్ష్యం అసలు సహించను— బుద్ధిగా చదువకపోయావా? ఇదే శిక్ష' అంటూ ఆమె బుగ్గ మెలిపెట్టేవాడు

'అమ్మో వదలండి మాష్టారు ఇంక అల్లరి చేయనుగా!' అని బుంగమూతి పెట్టి చేతులు కట్టుకున్న ఆ పిల్లను చూస్తే అతడికి నవ్వు వచ్చేది. పాఠాలు చెప్పటం ముగిసేక అతడి సీరియస్‌నెస్ చెదిరిపోయి మరో అవతారం దాల్చేవాడు పుస్తకాలు తీసుకుని బుద్ధిమంతురాలల్లే తలవొంచుకుని వెళ్ళబోతున్న ఆమెను గభాల్ని చేతుల్లో బిగించి కందిపోయిన బుగ్గలమీద మెత్తగా ముద్దులు నింపి,

'నన్ను క్షమించు సుజా! మరి శ్రద్ధగా



ఆంధ్రరాష్ట్ర విభజన కోసం జరిగిన ఆందోళనకి గురైన ఆర్ టి సి బస్సు అద్దం అందంగా బీట్లు వేసి కూడా యింకా సమైక్యంగానే ఉంది.
(ఫోటో: మా చిత్రకారుడు శ్రీ సంపత్ కుమార్)

చదవకపోతే ఎలా ? నా ఎమ్. ఏ. అయే సరికి నీ బి. ఏ. కంప్లీట్ చేస్తే—అప్పుడు అందరి ఆశీస్సులతోనూ ఇద్దరం ఒకటై పోదాము. అప్పుడు నీ ఇష్టం వచ్చినంత అల్లరిచేద్దువుగాని, నిన్నువద్దనే వాళ్లుండరు. మన ఇంట్లో పాప పారాడేదాకా నువ్వే పాపాయివి.' ఆమె ముంగురులు సరుదుతూ లాలనగా అంటూంటే—మైమరువుగా అతడి కౌగిట్లో ఒదిగిపోయి. 'నేను అదృష్టవంతురాల్ని జగన్' మెల్లిగా గుసగుసలాడేది 'నేను కూడాను' అంటూ ఆమెను గట్టిగా గుండెలకు హత్తుకునేవాడు.

* * *

కాలతురంగం ధెంగుధెంగున గంతులిడుతూ వడివడిగా ముందుకు పరుగిడుతూంది.

సుజాతలో ఎంతో మార్పు. నవ వికసిత కుసుమసౌకుమార్యం ఆమె తనువెల్లా ఆక్రమించి హరివిల్లులాటి అందాల సోయగంతో మెరిసిపోతున్నది సుజాత. విడివిప్పారిన ఆమె

# తెరచి మూసిన తలుపు

మనస్సంతా జగన్ రూపమే. అతడి సమక్షం ఆమెకు ఇహలోక స్వర్గం—అతడు కృష్ణుడు ఆమె రాధ. ఈ చిన్న గది వారికి — బృందావనమే. అతడి స్పర్శమాత్రానే పులకితురాలై —రంగురంగుల విహంగమై రెక్కలు విప్పుకుని ఏ సుందరతరసీమలకో ఎగిరిపోయి రాగరంజితమైన రమ్య బృందావనారామ సీమల్లో విహరిస్తున్నట్లు భ్రాంతి కలిగేది. 'ఇది భ్రాంతికాదు. నిజమే సుమా' అని అతడి బిగికౌగిలి ఆమెకు గాఢమైన నమ్మిక కలిగించేది.

సుమిత్ర పురిటికి పుట్టినింటికి వెళ్ళింది. ఇంట్లో పనంతా తన పరంకావటం వల్ల సుజాతట్యూషన్‌కు వెళ్ళటాని వీలయేదికాదు. జగన్నాథమే వీరింటికి వచ్చేవాడు సుజాత అన్న శేఖర్ హాస్పటల్‌నుండి ఏవేళకో ఇంటికి వచ్చేవాడు. ఈ ఒంటరితనం ఇద్దరికీ మరింత ప్రోత్సాహమయిన దుర్బల క్షణంలో సుజాత తన సర్వమూ—జగన్ పరం చేసింది. అతడామె ప్రేమదైవం ఆమె ప్రణయస్వరూపిణి అయి అతణ్ణి ఆరాధించేది.

సుమిత్ర పాపను ఎత్తుకువచ్చింది.

సుజాతకు ఫైనలు పరీక్షలు దగ్గిర కావటంతో ఏకాగ్రతతో చదువసాగింది. ఆఖరి పరీక్ష వ్రాసివచ్చిన సుజాత 'మాష్టారూ తపస్సు పూర్తి అయింది. ఇంక దేముడు వరమివ్వాలి' వుత్సాహంగా అతడి బుజాల మీద వ్రాలి, చెక్కిలికి చెక్కిలి రాస్తూ గోముగా అన్నది ఆమెను ముందుకులాగి లేతబుగ్గలు కందిపోయేట్లు గట్టిగా ముద్దు పెట్టుకుంటూ,

'ఓ-తప్పకుండా నీవు కోరినన్నివరాలు ఇవ్వటానికి ఈ దేముడు సిద్ధంగానేవున్నాడు మరి నా తపస్సుకూడా పూర్తి అయేదాకా కాస్త వోపికపట్టు చిలకమ్మా' అన్నాడు నవ్వుతూ.

'పోండి మాష్టారూ మీకన్ని హాస్యమే ఇంకా వోర్పు నాకు చాతకాదు బాబూ. త్వరగా పరీక్షలు రాసెయ్యండి లేకపోతే నేను మీదగ్గిరకు రానేరాను తెల్సా' అని చూపుడు వేలెత్తి బెదిరించి వెక్కిరించి తుర్రున పారిపోయింది.

* * *

శలవుల్లో సుజాతమిత్రులంతా కల్సి — మద్రాసు—మహాబలిపురం—కంచి. వగైరాలన్నీ తిరిగిరావాలని ప్రోగ్రామ్స్‌వేసుకున్నారు. వెళ్ళేరోజున చెప్పటానికి వెళ్ళిన సుజాతను కౌగిట్లో బిగించి తీయని ముద్దులతో ముంచెత్తి.

'నేనూ రెండురోజుల్లో బెనారస్ వెళ్తున్నాను. పరీక్షలు అవగానే అటునుంచే మా వూరు వెళ్ళి— మా అమ్మా నాన్నలకు మన సంగతి చెప్పి వొప్పించి నువ్వొచ్చేసరికి తియ్యనివార్త అందచేస్తానని అన్నాడు జగన్...

(ముగింపు పైవారం)




13—7—73

# పెద్దకథ



(గత సంచిక తరువాయి)

అలాటి జగన్ — అంత నమ్మకంగా చెప్పిన జగన్—తన మనస్సులో దైవం లాగా పూజించుకున్న జగన్—ఇంత ద్రోహం చేసాడా? ఇదా తనకు అందిన తియ్యటి వార్త?

కాలకూట విషంలాటి ఈ వార్తవిని తను బ్రతుకుతుందనే అనుకున్నాడా? జగన్...జగన్ ఎంతపని చేశావు?' దిళ్లలో మొహం దాచుకుని కన్నీటి ప్రవాహంతో ళ్ళు తడిసిపోతూంటే అలా ఎంతసేపు రుపన్నదో...... ?

శేఖర్‌వచ్చి పక్కలో కూచుని, 'ఏమమ్మా ర్చ బాగా బడలిక చేసిందా తలనొప్పి న్నాటు' ంటూ నుదుటమీద చేయి సి దుగుతూంటే —

ఎ్రబడిన కళ్లెత్తి అన్నవంక చూసి బ ంది.

ప్పు లేదు వళ్ళు వేడిగా వున్నది. ంకు ా చ్చినట్లున్నది, మందు ఇస్తాను వేసుకుని బాగా రెసు తీసుకో' అంటూ లేచి వెళ్లేడు శేఖర్.

వదిన తెచ్చిఇచ్చిన మాత్ర వేసుకుని కాఫీ త్రాగి పరుపన్నది సుజాత.

కన్ను మూతపడటం లేదు. గుండెల్లో దుఃఖం తెరలు తెరలుగా వుబుకుతోంది. పక్కనే పడున్న కవరుమీద ఆమె దృష్టి పడింది క్షణంసేపు అలాగేచూసి విరక్తిగా చించి చదవసాగింది.

నా సుజీ,

నీకు ఏమని రాయాలో తెలీటంలేదు. ఇలాటి వుత్తరం నీకు వ్రాయవలసి వస్తుందని నేను కలలోనయినా అనుకోలేదు. క్షమించమని కోరే అర్హతకూడా నాకులేదు. నీలో ఎన్నో ఆశలు రగిలించి జీవితం పూల బాటఅని భ్రమింపచేసి — సుఖ— సంతోషా లన్నీ నీముందు కుప్పపోస్తానని వాగ్దానం చేసి — ముగ్ధమనోహరమైన నీ మనస్సులో అనురాగబీజాలు నాటి ప్రేమలతను సుకుమారంగా పెంచి — ఇప్పుడిలా నిర్దయగా ఆ లతను తెంపివేసిన క్రూరుణ్ణి — నీకు ఇలా రాసే దుర్మార్గుణ్ణి నువ్వు క్షమించ క్కర్లేదు సుజీ—కసిదీరా తిట్టు. అదే నాకు తృప్తి. అయినా సుజీ నా మనస్సుకు శాంతి వుండదు. నీకు ఏమని వ్రాయను నా గుండెల్లో రగిలేబాధ నీకు అర్థం అవుతుందా! నీకు ఇలా దూరం కావటానికి, నాలో ఎంత పెనుతుఫాను చెలరేగుతున్నదో ఎలా చెప్పను! పరిస్థితులు నన్ను బందీని చేశాయని చెప్పటం అపహాస్యమే, అయినా చెప్పక తప్పదు. హైద్రాబాద్‌లో మా మామయ్య ఒకడువున్నాడు. ఆయనో పెద్ద బిజినెస్‌మాన్. జీవితాల్తోకూడా బిజినెస్ చేయగలంతటి ధీశాలి — ధనమనే అగాధం మా రెండు కుటుంబాల్ని వేరుచేసి రాకపోకల్ని బంద్ చేశాయి. ఇంతకాలంగా మరచిన బంధుత్వం ఇవాళ ఆయనకు గుర్తు వచ్చింది. ఎందుకో తెల్సా? ఆయనకో చెల్లని రూపాయిలాటి కూతురున్నది. సకల (అవ) లక్షణ సంపన్నురాలైన ఆ పిల్లకు నేను


తప్ప మొగుడుగా వుండే అర్హత ఈ లోకంలో మరెవరికీ లేదనుకున్నాడు మా మామ. నా ఖర్మకొద్దీ నేను ఆయన కంట పడ్డాను ఆయన ఇవ్వచూపే ఏభైవేల రూపాయల కట్నంతోపాటు ఆయన బిజినెస్‌లో సగం భాగానికి అమ్మా, నాన్నా లొంగిపోయి—అలనాటి కావేషాలు మరచి — అదే నా కర్తవ్యమనే నాన్నగారి ఆజ్ఞకు — అమ్మ కన్నీటికి లొంగిపోక తప్పలేదు కుటుంబ శ్రేయస్సుకొరకు, కొడుకుగా నా కర్తవ్యం నెరవేర్చుకుని కన్నవారి రుణం తీర్చుకుందుకు నా మనస్సులో అగ్ని రగులుతున్నా సహించి అమ్మా—నాన్న ఆదేశాన్ని తలవొంచి స్వీకరించాను కాని సుజీ నిన్ను వొదులుకునేందుకు ఎంత విలపించానో—నా మనస్సుకే తెల్సును - ఈ సంఘర్షణలో నా మనస్సు మసి అయిపోయింది ఇకముందు మనస్సులేని మనుగడే బాధ్యతల బరువులో బ్రతుకు కృంగిపోయి జీవచ్ఛవంగా బ్రతికే పిరికివాడై — ఇంకేం వ్రాయను సుజీ!

నీవాడు అని చెప్పుకోలేని—నీ జగన్.

ఆ వుత్తరాన్ని కసిగా చింపి ముక్కలు చేసి మూలకు విసిరింది సుజా, అప్పుడు తన చిన్నతనాన అత్తయ్యకూడా ఇంతే చేసింది తను పుట్టినరోజునే అత్తయ్యవచ్చి చూసి 'మా కోడలు పుట్టింది' అని సంబరాలుపడుతూ అందరితోనూ చెప్పిందట. వచ్చినప్పుడల్లా ఆపీషపీ తెచ్చిఇస్తూ మురిపెంగా చూచేదిట అలాటి అత్తయ్య అమ్మపోయాక తల్లిలేని పిల్ల తనపాలబడుతుందేమో, తను కోరిన ముద్దుముచ్చట లేవీ జరుగవని మొహం చాటు చేసింది నాన్నపోయాక ఆ కొద్దిపాటి రాకపోకలు కూడా ఆగిపోయాయి తను కోరినంత కట్నంవచ్చే సంబంధం చూసి కొడుక్కు పెళ్ళిచేసింది తల్లి చెప్పినట్లు తలూపి 'బుద్ధిమంతుడన్న' కితాబు తెచ్చుకున్నాడు బావ ఆనాడు తనేమీ బాధపడలేదు, అత్తయ్య స్వార్థానికి నవ్వుకున్నదంతే. బావ రు పురేఖలైనా తనకు గుర్తులేదు కానీ కానీ జగన్? తన సర్వస్వాన్ని దోచుకుని 'ప్రేమించా నీ, పెళ్ళిచేసుకుంటా'నని ఎన్నో వాగ్దానాలుచేసి చివరికిలా ఇతడూ డబ్బుకే అమ్ముడుపోయాడు — ఏభైవేల రూపాయల కట్నానికి అతడి కళ్ళు మూసుకుపోయాయి అతడికేమీ బాధలేదు— తనే—తనే ఆ కట్నమనే కొడ్తెతాపు బుప కొట్టి తన గుండెలమీద కాటు వేసి ట్లు బాధతో మెలితిరిగి పోతూంది. ఈ బాధ భరించటం తనవశం కావటం లేదు. అయ్యో! భగవాన్ నేనేమి చేయను? ప్రేమానురాగాలంటే తెలీక మ్రోడువారిన తన మనస్సు అతడి అనురాగ వాహినిలో తడిసి సస్యశ్యామలమై చివురించి సుకుమారంగా ప్రేమలత తీవలుసాగి అతడిచుట్టూ పెనవేసుకున్నది, అతడి తీయని పెదాల్లోంచి వెలువడే ప్రతిమాటా — వీణాస్వనాలై రాగమాలికలు తనువెల్లానిండి పులకరించేది ఈ విశాల విశ్వమంతా అతడుగానే గోచరించి, అతడు లేనిది తనకు ఇహమే లేదన్న భ్రాంతిలో పడింది ఎంత వెర్రిగా అతడి మాటల్ని నమ్మి గోతిలో పడింది!

'మగవారి మాటలు నీటిమీద వ్రాతలనీ, లోకంలో ఇంత కుటిలత్వం వున్నదనీ తెలియని ముగ్ధమనస్సుతో అతణ్ణి నమ్మింది కలనైనా అనుకోలేదు ఇంత దగాచేసి పోతాడని ఇప్పుడు తనకేమి దారి! కళ్ళలోంచి జలపాతాలు దూకుతూంటే పిచ్చిగా కిటికీలోంచి బైటకు చూడసాగింది సుజాత అప్పుడప్పుడే చీకటి తెరలు నలుదెసలా కమ్ముకుంటున్నాయి.

పక్కవాళ్ళింటి కిటికీవేపు చూసింది. ఆ కిటికీ తలుపులు మూసివేసియున్నాయి. ఆ గదిలోనే జగన్ వుండేవాడు ఏ వేళప్పుడు చూసినా ఆ కిటికీ తలుపులు తనకొరకు తెరచే వుండేవి రాత్రివేళ ఆ కిటికీనుండి ప్రసరించే వెలుగు తన గదిలోకివచ్చి కాంతి నింపే ఎన్నో వెన్నెలరాత్రులు ఆ కిటికీ వద్ద అతనూ — తను ఇక్కడా కూచుని తమకంగా కళ్ళతో మాట్లాడుకునేవారు, పరీక్షల రోజుల్లో ఆ కిటికీదగ్గర చైర్లో కూర్చుని ఎంతో పొద్దుపోయే వరకు చదివేవాడు జగన్ [illegible] పట్టుదలగా చదివే అతణ్ణి చూస్తే సరదావేసేది తనకు — ఎప్పుడో ఒక్కసారి అలసిపోయి ఎర్రబడిన కళ్ళెత్తి ఈ వైపు చూసేవాడు ఆ చూపు తన హృదిలో మూలమూలలా చొచ్చుకుపోయి ఆహ్వానించేది. ఆ పిలుపుకు తను నిలవలేక పోయేది అలసి వాడిన అతడి మోము గుండెలకి హత్తుకోవాలని — వేడి వేడి టీ చేసి పెదాలకందించి సేదదీర్చాలనీ ఆరాటపడేది ఇద్దరి మధ్యానున్న ఈ అడ్డుగోడలు, ఎప్పటికి తొలగిపోతాయోనని నిట్టూర్చింది రాత్రిళ్ళు అలా అతడివేపు



'మంచి'కి విలువ ఎప్పుడూ ఉంటుంది నీళ్లు అయినా 'మంచినీళ్లు' అయితే గ్లాసు 5 పైసలు ధర పలుకుతుంది మదరాసు మెరీనాబీచ్‌లో ఒకటుండా, రెండు మూడు గ్లాసులు పెట్టుకుని మంచినీళ్ల వ్యాపారంచేస్తున్న కుర్రవాడిని ఫొటోలో చూడవచ్చు (ఫొటో నఖచిత్రకారుడు శ్రీ సంపత్‌కుమార్)

# తెరచి మూసిన తలుపు

రాస్తూనే నిద్రలోకి జారేది. తెల్లవారి లేస్తూనే ఆ కిటికీలోంచి ఆతణ్ణి చూపి 'విష్' చేస్తేగానీ మామూలు కార్యక్రమం మొదలయేది కాదు. ఇలా సర్వవేళలా తన కొరకు తెరచివుండే తలుపులు ఈ రోజు మూసుకున్నాయి. శాశ్వతంగా మూసు కున్నాయి ఇక ఎన్నటికీ అవి తెరుచుకోవు— ఆ కిటికీలోంచి వచ్చే వెలుగు ఇంక తన గదిలోకి రాదు తన బ్రతుకంతా చీకటి మయం. త కొరకు పసిడిద్వారాలు తెరుచు కుని అమృత హస్తాలు చాచుకున్నాయన్న భ్రాంతిలో మైమరచి ఆనందాతిరేకంతా ఆ చేతులో వాలిపోయింది అంతలోనే అవి రాక్షసహస్తాలై తనని నిర్దయగా బైటకు నెట్టివేసి భళ్లున తలుపులు మూసు కున్నాయి ఆశోపహతురాలై ఆపలేని నిర్వే దంతో ఆ కవాటాలముందు వొరిగిపోయి రోదిస్తోంది 'భగవాన్—నేనేమి పాపంచేశాను' నాకెందుకీ శిక్ష. కిటికీ చువ్వలకు నుదురు కొట్టుకుంటూ పిచ్చిగా ఏడువసాగింది సుజాత.

అంతలోనే ఆమె కళ్ళు క్రోధారుణిమ దాల్చి వెర్రికోపంతో వూగిపోయింది

'ప్రేమిస్తానన్నాడు—పెళ్ళి చేసుకుంటా నన్నాడు తన కోపమ్మై లోకాన్నయినా ఎది రించగలనని ప్రగల్భాలు పలికి — చివరికిలా డబ్బుకోసం అమ్ముడుపోయి — 'బాధ్యతలు— బాధ్యతలు' అంటూ మొహం చాటుచేశాడు. ఆడదాన్ని వంచించి—మోజాతీరేక—ఈ మగ వాళ్ళకి—ఈ రాస్కెల్సుకు బాధ్యతలు గుర్తు వస్తాయి. కనిపెంచిన తల్లిదండ్రుల పట్లనే కాదు. ప్రేమించి—జీవన సర్వస్వాన్ని అర్పించి ఆరాధించే ఆడదానిపట్ల కూడా బాధ్యత లుంటాయని ఇలాటి మూర్ఖులు తెలుసు కోరు—అసలు ఈ మగవాళ్లకు మనసంటూ ఒకటున్నదా! ఎవరెటు తిప్పితే అటు తిరిగి పోయే పిరికివాళ్లు—వాజమ్మలు—అసమర్థులు వీళ్లకు ప్రేమంటే ఏమి తెలుస్తుంది? ప్రేమించి దగ్గరకు వచ్చిన ఆడదాన్ని పెళ్ళి చేసుకునే ధైర్యంలేక—బాధ్యతలనే ముసుగు ధరించి పదిమందిని నమ్మించటాని త్యాగం చేసినట్లు నటిస్తారు—ఇలాటి వీళ్ల బ్రతు కంతా అబద్ధపు నటనగానే సాగుతుంది వీళ్లకి డబ్బేజీవితం ధన సంపాదనకు ఎంత నైచ్యానికైనా పాల్పడతారు ఈ డబ్బుగల వాళ్ల అంతర్యం దుర్గంధ భూయిష్టం. కార్లలో తిరిగి కాక్‌టెయిల్ హోటళ్ళల్లో పీకలుమొయ్యా తిని తాగి, బార్లల్లోదూరి భామకలాపాలు సాగించే వీరికి ఆడదాని విలువ తెలియదు. దౌర్జన్యంతో దగ్గరకు లాగి అనుభవించటమే తెల్సు—అడది అంద నంతవరకు తీపితీపి కబుర్లుచెప్పి చొంగలు కార్చుకుంటూ కుక్కల్లాగా వెంటతిరిగి, ఆడది అందేసరికి రేచుల్లాగామారి ఆడదాని జీవితాన్ని ఖండ ఖండాలుగా చీల్చి ముక్కలు చేసే ఈ మగవాళ్ళు నరరూప రాక్షసులు— ఇలాటి ధూర్తుల పాలబడి అమాయకు లైన ఎందరు ఆడపిల్లల జీవితాలు బలై పోతున్నాయో? అనాది నుండి మగవారి దౌష్ట్యం ఇలాగే సాగుతూంది ఈ కథకు అంతం లేదు ఈ పాతకథ అంతరించి కొత్తకథ మొదలయే దెప్పటికి? ఈ లోపల ఎన్ని జీవితాలు నాశనమైపోవాలి? ఆడదాని జాలిపాట, మగవాడి పాలిట ఆనందలహరిగా ఇలా కొనసాగవలసిందేనా? వీల్లేదు — వీల్లేదు.

ఈ దురన్యాయాన్ని —మగవాడి దురహం కారాన్ని అణచివేయాలి — 'అడది మనిషి కాదు — విలాస వస్తువను' కునే నీచులకు బుద్ధి చెప్పాలి.

మగవాడు 'నవ్విస్తే నవ్వటం—ఏడిపిస్తే ఏడవటం' ఇదే ఆడదాని జీవితంకాదని — తనదైన జీవితం తనకున్నదనీ నిరూపిం చాలి—హూ . ఆడదంటే ఏమిటనుకున్నాడు?

రాగమాధుర్యంతో మగవాడి హృదయాన్ని రంజింప చేయటమేకాదు. మగవాడి మోసాన్ని— దుష్టత్వాన్ని ఎదుర్కొనేప్పుడు కాళికా రూపందాల్చి మగవాడి జీవితాన్ని భస్మీపటలం చేయగలంతటి శక్తిమంతు రాలు—తన శక్తి ఎంతటిదో నిరూపించాలి

డబ్బుకోసం గడ్డితినే డర్టీబ్రూట్స్ ఈ మగవాళ్ళు ... ... మనస్సుల్లో పేరుకున్న మాలిన్యాన్ని కప్పిపుచ్చుకుంటూ మడత వల గని తెల్లని దుస్తులు ధరించి పెద్ద మనుషులనే ముసుగులు ధరించి తిరు గుతూ — నయవంచకులై ఆడదాని జీవి తంతో చెలగాటమాడి కుక్కలు చింపిన విస్తరిలాగా వడిబజారుపాలుచేసే ఈ కిరాత కులకు బుద్ధిచెప్పాలి మగజాతి మీదనే అంతులేని క్రోధం అసహ్యం అణుపణువునా దవానలంగా వ్యాపించి దహిస్తోంది. ప్రతి మగవాణ్ణీ వలవేసి పట్టి బంధించి జలగలా పీడించి సర్వనాశనం చేయాలి ధనంకోసం ఆడదాని జీవితాన్ని బలిచేసే ఈ మగ వాళ్ళు — మళ్ళీ ఆడదానికోసమే అంతు లేని ధనం గుమ్మరిస్తారు. అందమైన ఆడది కనిపిస్తే కామంతో కళ్ళుమూసుకు పోయే ఈ నీచుల్ని పతనంలోకి లాగటానికి క్షణంసేపు పట్టదు. ఈ ధనవ్యామో హితుల్ని—తన అందానికి బందీలుగాచేసి — చివరి పైసాదాకా వొద్దుకుని బికారుల్నిచేసి పడివీధిపాలు చేయాలి. ఈ దిక్కుమాలిన



లోకంలో ఎందరో జగన్‌లు-ఆడపిల్లల జీవితాల్తో చెలగాటమాడే ఈ భ్రష్టుల్ని కామ వ్యామోహితుల్ని పేసి కళ్ళుకప్పి పాతాళా కి తొక్కేయాలి అప్పుడుగాని తనలో కసి చల్లారదు అప్పుడుగాని తన ఆకర్షణ ఎంతటిదో అతడికి తెలిసిరాదు 'జగన్! నా మనస్సుతో ఆడుకుని — నీ సుఖం కోసం — నీ కర్తవ్యంకోసం నన్ను నడి సముద్రంలో ముంచావు — ఎవరి విస్తరిలో వారే పంచభక్ష్యాలు నింపుకోవాలని నీతులు వల్లించి, నీ విస్తరిలో నిండు భోజనం నింపుకొని—నా ముందున్న విస్తరి చించి లేచిపోయావుగదూ!—దీని ఫలితం ఎప్పటికైనా అనుభవించలేకపోవు! నా కన్నీరు మహాసముద్రమై నీ బ్రతుకుని ముంచివేస్తుంది' అప్పుడుగాని నా బాధ నీకు తెలిసిరాదు జగన్! ..

బాధతో మనస్సు చుట్టుకుపోతూంటే కళ్ళు గట్టిగా మూసుకున్నది.

తను సెకండు బి. ఏ చదువుతున్నప్పుడు, వదిన తమ్ముడు సుధాకరం శెలవులకని వచ్చాడు. మొదటి చూపులోనే తనమీద వ్యామోహం పెంచుకుని — తన కడగంటి చూపులకోసం చాలాంచలాల స్పర్శకోసం వెర్రెత్తినట్లు తనచుటూ తిరిగేవాడు తనకు చిరాకు కలిగి అతణ్ణి తప్పించుకు తిరిగేది, ఇప్పుడతడామెకు గుర్తుకువచ్చాడు. అవును ఆ సుధాకరాన్ని రమ్మని వ్రాయాలి - అతడి తరువాత మరోడు. అ తరువాత ఇంకోడు—అలా ప్రతి మగరాడిని బురదగుంటలోకి లాగాలి అప్పుడుగాని తనలో పగ చల్లారదు అప్పుడుగాని ఈ మగ రాస్కెల్సుకు బుద్ధిరాదు. ఇందులో తన అందము ఆరోగ్యము—పరువు మర్యాదలు అన్నినాశనమయినాసరే—క్రోధము—ప్రతీకారం జంట సర్పాలై బుసలుకొట్టుంటే లెటర్ పాడ్ తీసి గబగబవ్రాయసాగింది.

డియర్ సుధా

ఆ నాడు నిన్ను అంతగా తిరస్కరించి నీకుబాధ కలిగించినందుకు ఇప్పుడు ఎంతో పరితాప పడ్తున్నాను. క్షమార్పణ కోరుతున్నాను. నీకు మనసారా స్వాగతమివ్వటానికి ఆతురత చెందుతున్నాను. నీ కోసం నా మనస్సు పూలపాన్పుచేసి పరచివుంచాను, ఈ నా వేడికోలు అందుకుంటూనే — ఇంకేమీ ఆలోచించకుండా వచ్చేయ్ సుధా, నీ కోసం వేయికన్నుల్తో ఎదురుచూసే

నీ సుజాత—

కాగితం మడిచి కవర్లో పెట్టింది. తను వద్దన్నా అతడి ఎడ్రసు రాసిన కాగితం తన పుస్తకాల్లో పెట్టేడు సుధాకరం ఆ ఎడ్రసు కోసం పుస్తకాలన్నీ వెదుకుతూంటే— డైరీలోంచి జగన్ ఫోటో జారిపడింది. ఆ ఫోటో చూస్తూనే మరింతక్రోధంతో పెట్రేగిపోతూ ఫరున చించబోయి క్షణం ఆ ఫోటోలోకి చూసింది. వెన్నెలలాటి చిరునవ్వులుచిందే అతడి మోము చూసేసరికి—పాలపొంగుమీద నీటిచుక్క చిలకరించినట్టుగా ఆమె కోపం ఛప్పున చల్లారిపోయింది. ఆ ఫోటో చేతిలోకి తీసుకుని కుప్పలా కూలిపోయింది. అది గుండెల కదుముకుని, చెంపలకు రాచుకుని వెక్కి వెక్కి ఏడ్చింది అతడిమీద కోపగించినందుకు—ఆ పరిస్థితి అతడు కల్పించినందుకు వేదనతో మనస్సు తల్లడిల్లిపోయింది. ప్రాణప్రదంగా ప్రేమించి—అతడే తన జీవితమని నమ్మి ఆరాధించిన ఇతడిమీదనా తనకు కోపం — ద్వేషం——?

వూహూ—లేదు—లేదు ప్రేమించిన ఆడది ద్వేషించలేదు, నేను ఆడదాన్ని — తల్లిగా ఆదరించి అభిమానించే మమతా పూర్ణమైన మనస్సు—


సోదరిగా వాత్సల్యాన్ని పంచి ఇచ్చే క్షమా హృదయం

ప్రేయసిగా—భార్యగా నిండుమనస్సుతో సేవించి, ప్రేమించి కోటి కోటి స్వర్గాల్ని చూపగలిగే లను గమయ హృదయం వకూ వున్నది ఆడదాని మనస్సు నవనీత సదృశం—ఇందులో కఠినత్వానికి తావులేదు మగవాడి తప్పిదాల్ని — దుష్టత్వాన్ని — అమ్మలాగా క్షమించి — సోదరిలాగా లాలించి — భార్యగా సేదదీర్చి అక్కున చేర్చుకుంటుంది—ఆడదానికి అంతులేని క్షమాహృదయం భగవంతుడిచ్చిన వరం అమూల్యమైన ఆ వరాన్ని తను వమ్ముచేయలేదు—లేదూ — లేదూ— జగన్ మీద కోపంలేదు — పగలేదు. అంతులేని బాధమాత్రమే వున్నది

అతడి సమక్షంలో తనుపొందిన అమూల్యమైన అనుభవాలు - అతడిచుట్టూ పెనవేసుకున్న మధురస్మృతులు తనని ఎప్పటికీ వదిలిపోవు. అతడిగాలి సోకితేనే మైమరచి పులకరించి- కౌగలించే కోర్కెలు అణువణువునా నిండి ఆత్రపడే తనువు — మరోమగాడి చేయి తనమీదపడితే తను సహించగలదా? ఎంత పిచ్చిగా ఆలోచించింది?

'జగన్ — జగన్ ఎందుకమ్మా ఇలా చేశావు?

ఇంత సమ్మోహనంగా నవ్వే ఈ అందమైన కళ్ళలో ఇంతకుటిలత్వం వున్నదనీ— తేనెలూరే ఈ పెదాల్లో ఇంత విషం వున్నదనీ అనుకోలేదు. ఈ విశాలమైన వక్షంలో నాకు చోటున్నదనీ—జన్మంతా నాకు రక్షణనిచ్చిఆదరిస్తుందని నమ్మేను,ఇప్పుడిది బండ రాయికన్నా కఠినంగా మారిపోయింది ఎంత



తలబాదుకుని ఏడ్చినా ఇక కరుగదు—పోనీలే జగన్—నీవే సుఖపడు. నిన్ను ప్రేమించిన పాపానికి జన్మంతా కుమిలిపోతూ మోడు లాగా బ్రతుకుతాను. అయినా జగన్—నా జగన్ నీవులేని ఈ రంపపుకోత ఎల్లా భరించను ? అబ్బా! గుండెల్లో మంటలు-తనువెల్లా మంటల్తో దహించుకుపోతూంది చల్లని నీచేతుల స్పర్శతోగానీ ఈమంటలు చల్లారవు. ఆ భాగ్యం ఇక ఈజన్మకులేదు—ఎంత దురదృష్టవంతురాల్ని! మంచంమీద పడి పొరలసాగింది

గడియారంలో ముళ్ళు తిరిగిపోతున్నాయి. పన్నెండు — ఒకటి – రెండు నిశిరాత్రి గడిచిపోతూంది నిదుర రావటంలేదు కణతలు పగిలిపోతున్నాయి— గుండెలు విడిపోతున్నంత బాధ —

మెల్లగాలేచి హాల్లోకి వచ్చింది సుజాత.

మెడికల్ జర్నల్ తిరగేస్తూ సోఫాలో కూచున్నాడు శేఖర్. 'ఇంకా నిద్రపోలేదు కాబోలు అన్నయ్య' అని వెనక్కు తిరగబోయింది సుజాత. అడుగుల సవ్వడికి తలెత్తి చూసి.

'ఏమమ్మా నిద్రపోలేదూ! జ్వరం కొంచెం తగ్గిందా?' అభిమానంగా అడిగాడు శేఖర్.

అన్నవాడిలో తల వాల్చుకుని ఏడవాలన్నంత ఉద్విగ్నురాలై—అంతలోనే — నిగ్రహించుకుని —

'బాగా తలనొప్పిగా వున్నది — నిద్ర రావటంలేదు — నిద్రమాత్ర ఒకటి ఇయ్యి అన్నయ్యా' అన్నది.

'అల్మారాలో పచ్చసీసాలో వున్నాయి ఒక్కటే తీసుకోసుమా' అనేసి మళ్లీ పుస్తకంలో తలదూర్చేడు శేఖర్.

* * *

జగన్ ఫోటో చేతుల్లో పెటుకుని తదేకంగా చూస్తూ — పిచ్చిగా గొణుగుతూ—నిద్రమాత్రలు పంచదార బిళ్ళల్లాగా ఒకటొకటే చప్పరిస్తోంది.

'జగన్ నీమీద కోపం లేదు. ద్వేషం అంతకన్నాలేదు. నీతో గడిపిన ప్రతిక్షణం నాకు అమూల్యం — అదే నా బ్రతుక్కు శాంతి కలిగిస్తుంది.

ఇప్పుడు నన్నుకాదని దూరంగా వెళ్ళిపోయినా — ఒకప్పుడు నేనే నీకు సర్వస్వంగా భావించావు. అదే నాకు తృప్తి.

డబ్బుకోసం నన్ను నిరశించావు కదూ! పిచ్చి జగన్ ఆ రూపాయల్లో పడిపొర్లాడి—దాంతో లభించే సుఖాలు నీవే జుర్రుకోవాయ్ జీవితాల్ని అశాంతి పాలుచేసి – అణగత్రొక్కేసే ఆ డబ్బావద్దు — అందువలన లభించే సుఖమూ నాకు వద్దు. నీ స్మృతి మాత్రమే నా మనస్సుకు అంతులేని సుఖాన్ని ఇస్తుంది అది నాకుచాలు డియర్. ఒక్కసారి మనసారా ప్రేమించిన ఆడది — ఇంక ఏ పరిస్థితిలోనూ తన ప్రేమమూర్తిని ద్వేషించలేదు జగన్ — అదే ఆడదాని చేతకాని తనంగా—బలహీనతగా భావించి, వారి బ్రతుకుల్తో జూదమాడి మనసుల్ని మండించి కాలరాస్తున్నాడు మగవాడు — కానీ—కానీ — ఆడదంటే ఎవరు జగన్ ? మగవాడి మనస్సులో — తనువులో — జీవితంలో సగభాగం కాదా ? తమలో భాగాన్ని తామే కష్టపెట్టుకుని — తమని తామే హింసించుకునే ఈ మగవాళ్ళు ఎంత పిచ్చివాళ్ళు ? పిచ్చివాళ్లనుచూసి జాలిపడాలిగాని — కోపంతో అసహ్యించుకోకూడదు ఎప్పటికైనా ఈ మగవాళ్ళు తమనితాము తెల్సుకుని — స్త్రీని ప్రేమమయిగా తమ జీవితాల్లో వెన్నెల కురిపించే పాలవెల్లిగా అనుభూతిచెంది, నిజమైన మనస్సుతో ఆప్యాయత నందివ్వ కలిగినప్పుడే జీవితాల్లో సుఖశాంతులు నెలకొంటాయి—కానీ – క్రూరత్వంతో — కరుడు కట్టినవారి మనస్సుల్ని కరిగించి — ఆర్ద్ర మనస్సుతో అనురాగ హృదయుల్ని గావించే ఆ సుదినం ఎప్పుడు ? ఆ మార్పు తెచ్చేదెవ్వరో— ఎప్పటికో — ఏమో ! ఈ లోపల ఎన్ని జీవితాలు భగ్నమైపోవాలో ? అందుకే జగన్ నీమీద జాలితప్ప కోపంలేదు.

అబ్బ నీ స్మృతి నాకెంత హాయి గొల్పుతుందో తెల్సా ?

చల్లని నీ వొడిలోవాలి — గులాబి మొగ్గల్లాంటి నీ మధురాధరాల్లో చిందే గులాబి షాంపేన్ త్రాగినంత మత్తుగా — మధురంగా వున్నది.

నే మధురాధరాల్లో మధువు సేవించిన నేను అమరురాల్ని అయి ప్రేమారాధనలో దైవత్వాన్ని అందుకున్నాను, మానవ సహజమయిన సుఖ — దుఃఖాలేవి నాకులేవు — నీ గురించిన మధురోహలే నాకు ఆత్మశాంతి నిస్తాయి. ఇంక బాధలేదు — వేదపలేదు — క్రోధం అంతకన్నా లేదు — ఎప్పటికీ — నీవు ఎక్కడున్నా నావాడివే — కోరికలూరే పసిడి వయస్సులో—ఒకరికొకరం అర్పణఅయాం—ఇంక మనకి దూరమేమి వున్నది ? లేదు కదూ —

డియర్ జగన్...మై డియర్ — మై డి...యర్—మై—డి యర్.

చేతిలో ఖాళీ స్లీపింగ్‌పిల్సు సీసా జారిపోయి, అస్తవ్యస్తంగా మంచంమీద వాలిపోయింది సుజాత. ●

